

న్యూఢిల్లీలోని సాంసద్ కార్యశాల కార్యక్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి కార్యకర్త కిట్‌ను సోమవారం అంద జేస్తున్న బీజేపీ ఓబీసీమోర్చా జాతీయ అధ్య క్షుడు, ఎంపీ డా.కె.లక్ష్మణ్. - చిక్కడపల్లి

కాచిగూడలో రోడ్లకు ప్యాచ్ వర్క్ చేయాలి

బర్కత్‌పుర, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కాచిగూడ డివిజన్‌లో యుద్ధ ప్రాతిపదికన రోడ్ల ప్యాచ్ వర్క్ పనులు చేపడుతున్నట్లు కార్పొరేటర్ కన్నె ఉమా దేవి తెలిపారు. సోమవారం డివిజన్‌లోని రహ్మత్‌బాగ్, చప్పల్‌బజార్, దశరథ గల్లీ పలు ప్రాంతాల్లో జీహెచ్‌ఎంసీ డీఈ ప్రవీణ్‌కుమార్, ఏఈ ప్రశాంత్‌తో కలిసి ఆమె పాదయాత్ర చేశారు. గుంతల రోడ్లను పరిశీలించి మాట్లాడారు. ప్యాచ్ వర్క్ పనులను వెంటనే చేపట్టి పూర్తి చేయాలని కాంట్రాక్టర్లను ఆదేశించారు. ప్యాచ్‌వర్క్ పనులు పెండింగ్‌లో ఉండడం వల్ల స్థానిక ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సెంట్రల్ జిల్లా ఉపాధ్యక్షుడు కన్నె రమేష్‌యాదవ్, నాయకులు వాసు, రాజ్‌కుమార్, మల్లికార్జున్, భీమ్‌రాజ్, ఆర్.సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

ఫీజు బకాయిలు రూ.4,800 కోట్లను విడుదల చేయాలి

బర్కత్‌పుర, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ బకాయిలు రూ.4,800 కోట్లలను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని జాతీయ బీసీ మహాసభ అధ్యక్షుడు రాజేందర్‌పటేల్‌గౌడ్ డిమాండ్ చేశారు. ఫీజుబకాయిలు విడుదల చేయకుండా రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. సోమవారం మోతిమార్కెట్‌లోని మహాసభ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కాంట్రాక్టర్లపై ఉన్న శ్రద్ధ రాష్ట్రంలోని పేద విద్యార్థులపై ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు విడుదల చేయకపోవడం వల్ల కళాశాలల యాజమాన్యాలు విద్యార్థులకు సర్టిఫికెట్‌లు ఇవ్వకుండా ఇబ్బందులకు గురిచేస్తున్నాయన్నారు. ఇంటర్, డిగ్రీ విద్యార్థుల స్కాలర్‌షిప్‌లను రూ.5 వేల నుంచి 15 వేలకు పెంచాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కృష్ణ, భూషణ్‌భాస్కర్, ముత్యాలరావు, ప్రశాంత్, సత్యపాల్‌సింగ్, ప్రదీప్‌గౌడ్ పాల్గొన్నారు.

మిలాద్ ఉన్ నబీ వేడుకలకు చర్యలు తీసుకోవాలి

ముషీరాబాద్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఈ నెల 13, 14న నిర్వహించే మిలాద్ ఉన్ నబీ వేడుకలకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని మాజీ కార్పొరేటర్ వాజీద్ హుస్సేన్ కోరారు. ఈ మేరకు సోమవారం జీహెచ్‌ఎంసీ జోనల్ కమిషనర్ రవికిరణ్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వాజీద్ హుస్సేన్ మాట్లాడుతూ... భోలక్‌పూర్‌లో ప్రసిద్ధిగాంచిన బడీమసీదు, మజీద్ ఈ మీరజ్ ఏక్‌మినార్ తదితర మసీదుల వద్ద పారిశుధ్య పనులు, తాత్కాలిక విద్యుత్ దీపాల ఏర్పాటు, మట్టికుప్పల తొలగింపు పనులను చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు మహ్మద్‌రహీమొద్దీన్, చాంద్‌ఖాన్, అజారొద్దీన్, ఇఫ్రాన్, ముజీంఉసేన్ పాల్గొన్నారు.

కవిసమ్రాట్‌గా విశ్వనాథ సత్యనారాయణకు గుర్తింపు

చిక్కడపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): కవిసమ్రాట్‌గా విశ్వనాథ సత్యనారాయణ గుర్తింపు పొందారని ప్రముఖ సాహితీవేత్త, తెలంగాణ రాష్ట్ర రచయితల సంఘం అధ్యక్షుడు డా.నాళేశ్వరం శంకరం అన్నారు. త్యాగరాయ గానసభ ఆధ్వర్యంలో సోమవారం సాయంత్రం ఎందరో మహానుభావులు కార్యక్రమ పరంపరలో భాగంగా విశ్వనాథ సత్యనారాయణ జయంతి సమావేశం గానసభ అధ్యక్షుడు కళాజనార్దనమూర్తి అధ్యక్షతన జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న నాళేశ్వరం శంకరం మాట్లాడుతూ వివిధ సాహిత్య ప్రక్రియల్లో విశ్వనాథ సత్యనారాయణ రచనలు అధికంగా చేశారన్నారు. డా.జీఎం.శ్రీదేవి మాట్లాడుతూ విశ్వనాథసత్యనారాయణ కవి కథకుడు నవలారచయిత ఉత్తమ ఉపన్యాసకుడు సంప్రదాయవాది అన్నారు. గానసభ పాలకవర్గ సంయుక్త కార్యదర్శి చక్రపాణి, శంకర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కాళేశ్వరం వల్లే రిజర్వాయర్‌లలోకి నీళ్లు:బీఆర్‌ఎస్



ముషీరాబాద్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేసిన భోలక్‌పూర్ బీఆర్‌ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్ రావు, శివముదిరాజ్ తదితరులు


ముషీరాబాద్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): కాళేశ్వరం వల్లే రిజర్వాయర్‌లలో నీటిని నింపి ప్రజల తాగునీటి అవసరాలను తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టిందని బీఆర్‌ఎస్ భోలక్‌పూర్ అధ్యక్షుడు వై.శ్రీనివాస్‌రావు అన్నారు. సోమవారం శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో ముషీరాబాద్ చౌరస్తాలో కేసీఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి కాళేశ్వరం నీటితో ఉస్మాన్‌సాగర్, హిమాయత్‌సాగర్ చెరువులను నింపేందుకు శంకుస్థాపన చేయడంతో కేసీఆర్ కట్టిన కాళేశ్వరం వల్లే అని హర్షం వ్యక్తం చేస్తూ కేసీఆర్ చిత్రపటానికి జలాభిషేకం చేశారు. ఇప్పటికైనా కాళేశ్వరం పై తప్పుడు ప్రచారం మానుకుని ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ సీనియర్ నాయకుడు డి.శివముదిరాజ్, డివిజన్ మాజీ అధ్యక్షుడు మహ్మద్ అలీ, నర్సింగ్‌రావు, పార్టీ నాయకులు జావేద్‌ఖాన్, ప్రవీణ్, మనోహర్, కె.ఎం సాయి, ఆజాపాషా, సైఫొద్దీన్, సుమన్, శివ పాల్గొన్నారు.

ప్రశాంతంగా వినాయక చవితి వేడుకలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): వినాయకచవితి నవరాత్రి ఉత్సవాలను ప్రశాంతంగా నిర్వహించడానికి సహకరించిన మండపాల నిర్వాహకులు, ప్రజలకు చిక్కడపల్లి ఇన్‌స్పెక్టర్ బి.రాజునాయక్ కృతజ్ఞతలు తెలిపారు. సోమవారం సాయంత్రం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వినాయక విగ్రహాలను హుస్సేన్ సాగర్‌లో నిమజ్జనం చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అదనపు పోలీసుబలగాలచే గట్టిబందోబస్తును సెంట్రల్‌జోన్ డీసీపీ శిల్పావల్లి, చిక్కడపల్లి ఏసీపీ ఎల్.రమేష్‌కుమార్ నేతృత్వంలో చేపట్టామన్నారు. డీఐ శంకర్, అడ్మిన్ ఎస్‌ఐ అభిలాష్, ఎస్‌ఐలు మౌనిక, శివప్రసాద్,ఎఎస్‌ఐలు పాల్గొన్నారు.

లక్ష్మీగణపతి ఆలయంలో ముగిసిన మహోత్సవాలు

చిక్కడపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆర్టీసీక్రాస్‌రోడ్డులోని లక్ష్మీగణపతి ఆలయంలో వినాయకచవితి సందర్భంగా జరుగుతున్న నవరాత్రి మహోత్సవాలు సోమవారం ముగిశాయి. చివరిరోజు కార్యక్రమంలో భాగంగా భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు. ఆలయ ఈవో లక్ష్మారెడ్డి, చైర్మన్ మారిశెట్టి నర్సింగ్‌రావు, సభ్యులు గుండ్ల గజానంద్, దినేష్, భానుచందర్, నవీన్, బాబ్జీ, అర్చకులు గోపాలాచార్యులు, బుచ్చమాచార్యులు, జగన్మోహనాచార్యులు పాల్గొన్నారు.



● గాంధీనగర్ డివిజన్ వాల్మీకినగర్ యూత్ అసోసియేషన్ గణేశ్ మండపం ఆధ్వర్యంలో వినాయకుని లడ్డూను వేలం వేశారు. సికింద్రాబాద్ జిల్లా మహిళాకాంగ్రెస్ అధ్యక్షురాలు పుస్తకాల కవిత వేలంపాటలో లడ్డూను లక్షరూపాయలకు సొంతం చేసుకున్నారు. - (చిక్కడపల్లి, ఆంధ్రజ్యోతి)

రైలు ఢీకొని గుర్తుతెలియని మహిళ మృతి

బర్కత్‌పుర, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): పట్టాలు దాటుతూ రైలు ఢీకొని గుర్తు తెలియని మహిళ మృతి చెందింది. కాచిగూడ రైల్వే పీఎస్ ఎల్లప్ప తెలిపిన వివరాల ప్రకారం.. 35 ఏళ్ల వయసు గల గుర్తు తెలియని మహిళ ఫలక్‌నుమా - బుద్వేల్ రైల్వే స్టేషన్ల మధ్య పట్టాలు దాటుతుండగా సోమవారం రైలు ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో తీవ్రగాయాలు కావడంతో అక్కడికక్కడే మృతి చెందింది. మృతదేహాన్ని ఉస్మానియా ఆస్పత్రి మార్చురీలో భద్రపరిచామని, కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ తెలిపారు.

దోపిడీ పార్టీలకు ప్రత్యామ్నాయ ఫ్రంట్ కావాలి

ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణస్వరూప్

కవాడిగూడ, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): మనువాద దోపిడీ పార్టీలకు రాజకీయ ప్రత్యామ్నాయ జాతీయ ప్రజాస్వామిక లౌకిక కూటమి మాత్రమేనని ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ పేర్కొన్నారు. సోమవారం పార్టీ కార్యాలయంలో ఫ్రంట్ కేంద్ర కార్యాలయంలో జరిగిన స్టీరింగ్ కమిటీ సమావేశానికి వడ్లమూరి కృష్ణ స్వరూప్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ, కాంగ్రెస్ నాయకత్వంలోని ఇండికూటమి పక్షాలు రాజ్యాంగబద్ధపాలనను అందించడంలో విఫలం చెందాయని ఆరోపించారు. ఈ దోపిడీ మనువాద రాజకీయలతో ప్రజలకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ రెండు కూటములు సారిస్తున్న ఆర్థిక విధానాలతో దేశంలోని మెజార్టీ దళిత బహుజనులు, ప్రజల భవిష్యత్‌కు పెనుప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి పరిస్థితులలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల నాయకత్వంలో ఉన్న రాజకీయ పార్టీలు, కుల, ప్రజాసంఘాలు, అందరూ ఐకమత్యమై ఫ్రంట్ ద్వారా మాత్రమే రాజాధికారం సాధించాలని ఆయన పిలుపు నిచ్చారు. దోపిడీ, కుల, కార్పొరేట్ మాఫియా, రాజకీయాలకు ప్రత్యామ్నాయ రాజకీయశక్తిగా ఎదిగినప్పుడు మాత్రమే అణగారిన వర్గాల ప్రజలకు సోషల్ జస్టిస్ సాధించుకోగలుగుతామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణలో త్వరలో జరిగే స్థానిక సంస్థల ఎన్నికల్లో, రానున్న 11 అసెంబ్లీ నియోజకవర్గాలలో జరిగే ఉపఎన్నికల్లో ఫ్రంట్ అభ్యర్థులు పోటీ చేస్తారని ఫ్రంట్ తీర్మానం చేసినట్లు ఆయన తెలిపారు. ఈ సమావేశంలో రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎస్.అశోక్, ఆలిండియా షెడ్యూల్డు క్యాస్ట్ కౌన్సిల్ ప్రధాన కార్యదర్శి కోళ్ల సుధాకర్, ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ నాయకులు వీఎల్.రాజు, ఇండియన్ లోక్‌దళ్ తెలంగాణ రాష్ట్రఅధ్యక్షుడు వెంకటరాజేశ్‌రావు, శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఎ.సుదర్శన్, ఇండియన్ ముస్లిం నాయకులు షేక్‌బాషా, భారత్‌లేబర్ ప్రజాపార్టీ నాయకులు అజ్మీరా లక్‌పతి, నాయకలు సంపత్, జేఎస్.రావు, నక్క దేవేందర్, కాసాని అశోక్, కుమార్‌గౌడ్, గణేష్; జనా చింటు. రాయప్ప, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న ఫ్రంట్ జాతీయ అధ్యక్షుడు వడ్లమూరి కృష్ణ స్వరూప్ తదితరులు

3న దత్తన్న దసరా అలయ్-బలయ్



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ

రాంనగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): దసరా పండగ సందర్భంగా వైష్ణవ్ బండారు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అక్టోబరు 3న నాంపల్లిలోని ఎగ్జిబిషన్ గ్రౌండ్‌లో దత్తన్న అలయ్ - బలయ్ కార్యక్రమం జరుగుతుందని హరియాణా మాజీగవర్నర్ బండారు దత్తాత్రేయ తెలిపారు. సోమవారం రాంనగర్‌లోని తన కార్యాలయంలో ఫౌండేషన్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి అధ్యక్షతన జరిగిన అలయ్ బలయ్ తొలి సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యేలు చింతల రాంచంద్రారెడ్డి, ప్రేమ్‌సింగ్ రాథోడ్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతమ్‌రావు, నాయకులు వేముల అశోక్, వేదకుమార్, జి.ఆనంద్ గౌడ్, శ్యాంసుందర్‌గౌడ్, పాశం యాదగిరి, కప్పర వరప్రసాద్, కార్పొరేటర్ దీపిక, ఎడ్ల అజయ్‌కుమార్, ప్రవీణ్ పాల్గొన్నారు.

గణపతి లడ్డూను దక్కించుకున్న అబ్దుల్ ఫయీం



రాంనగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): గణేష్ నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా గణపతి వద్ద ఏర్పాటు చేసిన లడ్డూను మైనారిటీ వర్గానికి చెందిన ఓ వ్యక్తి వేలంపాటలో దక్కించుకుని, మతసామరస్యతను పెంపొందించారు. ముషీరాబాద్ లో వివేకానంద యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన భారీ గణపతి లడ్డూను 1.1లక్షలకు వేలంపాటలో రాంనగర్‌కు చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి, తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్‌ఎస్ నాయకుడు అబ్దుల్ ఫీయాం కొనుగోలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైదరాబాద్ గణేష్ నిమజ్జనం ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. తాను మైనారిటీ అయినప్పటికీ కూడా గణపతి అంటే ఎంతో ఇష్టం అన్నారు. ఈ లడ్డూను తమ బంధుమిత్రులందరికీ పంపిస్తానన్నారు. అబ్దుల్ ఫయీంను వివేకానంద యూత్ అసోసియేషన్ సభ్యులు సోమవారం సత్కరించి అభినందించారు.

కళాకారులను ప్రభుత్వం గుర్తించాలి

చిక్కడపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రతిభాసామర్థ్యం లున్న కళాకారులను గుర్తించి ప్రభుత్వం గౌరవిస్తే వారికి మరింత ప్రోత్సాహం వస్తుందని వంశీ సంస్థల అధినేత డా.వంశీ రామరాజు అన్నారు. వంశీ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి త్యాగరాయ గానసభలో ప్రఖ్యాతనటి, దర్శకురాలు, గాయని భానుమతి జయంతి సందర్భంగా ప్రముఖ గాయని పాల్వంచ అనురాధకు వంశీ భానుమతి గ్లోబల్ మ్యూజిక్ అవార్డ్ 2025 ప్రదానం చేశారు. ఈ సందర్భంగా పురస్కారప్రదాత వంశీరామరాజు మాట్లాడుతూ మధురమైన విభిన్నస్వరంతో సినిమాలలో పాటలు పాడిన ఉత్తమ నటి భానుమతి మంచి రచయిత్రి కూడా అని కొనియాడారు. సంఖ్యాశాస్త్రవేత్త దైవజ్ఞ శర్మ తమ అభినందనలు తెలిపారు. తొలుత నూకల ప్రభాకర్, రేవతి, శ్రీదేవి తదితరులు భానుమతి సినిమాల్లో సహగాయకులతో కలిసి పాడిన పాటలు శ్రోతలను అలరించాయి. శైలజ, సుధామయి కార్యక్రమాన్ని నిర్వహించారు.

బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా బండారు విజయలక్ష్మి



రాంనగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్రకార్యదర్శిగా ముషీరాబాద్ నియోజకవర్గంకు చెందిన మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ కుమార్తె, రాష్ట్ర మాజీ అధికార ప్రతినిధిగా పనిచేసిన బండారు విజయలక్ష్మి నియమితులయ్యారు. ఆమె నియామకాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ప్రకటించారు. సోమవారం రాంనగర్‌లోని కార్యాలయంలో ఆమె విలేకరులతో మాట్లాడారు. పార్టీ తనకు అప్పగించిన బాధ్యతకు న్యాయం చేస్తానన్నారు.

అంబర్‌పేట నుంచి డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డి




రాంనగర్, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర కార్యదర్శిగా అంబర్‌పేటకు చెందిన డాక్టర్ ఓ.శ్రీనివాస్‌రెడ్డి నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సోమవారం ప్రకటించారు. ఆయన గతంలో బీజేపీ రాష్ట్ర సహ కోశాధికారిగా పనిచేశారు. ఈ సందర్భంగా డీడీ కాలనీలోని కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ అంకితభావంతో పనిచేయాలని పదవులు అవే వస్తాయని పేర్కొన్నారు.

బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా గౌతమ్‌రావు



బర్కత్‌పుర, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): బీజేపీ రాష్ట్ర ప్రధానకార్యదర్శిగా అంబర్‌పేట నియోజకవర్గానికి చెందిన డాక్టర్ ఎన్.గౌతమ్‌రావు నూతనంగా నియమితులయ్యారు. పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు సోమవారం నియామక ఉత్వర్వులు జారీచేశారు. బీజేపీలో అంచలంచెలుగా ఎదిగిన డా.ఎన్.గౌతమ్‌రావు సెంట్రల్ జిల్లా అధ్యక్షుడుగా విధులు నిర్వహించారు. ఇటీవల జరిగిన జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్ల ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు.

మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా జగ్‌మోహన్



బీజేపీ తెలంగాణ మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడిగా సర్దార్ జగ్‌మోహన్ సింగ్ నియమితులయ్యారు. ఈ మేరకు సోమవారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రాంచందర్‌రావు ఆయన నియామకాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా జగ్‌మోహన్‌సింగ్‌ను నల్లకుంటకు చెందిన బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర మీడియా కన్వీనర్ ఎం.ఐ జాక్‌రాజ్ కలిసి సన్మానించారు. - నల్లకుంట, ఆంధ్రజ్యోతి

మంత్రి పొన్నంకు వినతి



ఆర్టీసీ కార్మికుల అపరిష్కృత డిమాండ్లను పరిష్కరించాలని రాష్ట్ర రవాణాశాఖమంత్రి పొన్నం ప్రభాకర్‌ను ఆర్టీసీ తెలంగాణ మజ్దూర్ యూనియన్ ప్రధానకార్యదర్శి థామస్‌రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు యాదయ్య, ఆర్ఎన్.రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, శంకర్‌నాయక్, జి.శ్రీనివాస్, అప్సార్‌పాషా పాల్గొన్నారు. - రాంనగర్

టీపీసీసీ అధ్యక్షుడికి సత్కారం



టీపీసీసీ అధ్యక్షుడిగా బి.మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తయిన సందర్భంగా ఖైరతాబాద్ జిల్లా కాంగ్రెస్ ప్రధానకార్యదర్శి తొలుపునూరి కృష్ణగౌడ్ సోమవారం ఆయనను కలిసి సన్మానించారు. - రాంనగర్



● టీపీసీసీ అధ్యక్షుడిగా బి.మహేష్‌కుమార్‌గౌడ్ బాధ్యతలు చేపట్టి సంవత్సరం పూర్తికా వడంతో టీపీసీసీ ప్రధానకార్యదర్శి జి.నాగభూషణం సోమవారం ఆయననుసన్మానించారు.- రాంనగర్



ముషీరాబాద్ ప్రభుత్వ పాఠశాలలో ఉపాధ్యాయులను సన్మానించిన రాజపేట చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆర్.ఆంజనేయులు

ఉన్నతులుగా తీర్చిదిద్దేవారే గురువులు

ముషీరాబాద్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దేవారే గురువులని రాజపేట చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఆర్.ఆంజనేయులు పేర్కొన్నారు. సోమవారం ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో టీచర్స్ డేను పురస్కరించుకుని రాజపేట చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులకు సన్మానం, బహుమతుల ప్రదానోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్.ఆంజనేయులు మాట్లాడుతూ... చిన్ననాటి నుంచే పిల్లలను ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దుతూ ఉన్నత స్థాయిలో ఉండేలా ఉపాధ్యాయులు ఎంతో కృషిచేస్తున్నారన్నారు. ఉపాధ్యాయుల వల్లే విద్యార్థులు దేశ, విదేశాలలో వివిధ నైపుణ్యాలను ప్రదర్శిస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ముషీరాబాద్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, విద్యామండలి డిప్యూటీ ఐఓఓస్ స్వరూపారాణి, ఉపాధ్యాయులు శ్రీనివాస్, పద్మావతి, రఘునందన్, కొండల్‌రెడ్డి, సహనాకౌసర్, ఉషా, అబ్దుల్లా, సునిత తదితరులు పాల్గొన్నారు.

రంగానగర్‌లో వీధిలైట్లకు మరమ్మతులు

ముషీరాబాద్: భోలక్‌పూర్ డివిజన్ రంగానగర్‌లో వెలగని విద్యుత్ దీపాలకు విద్యుత్ అధికారులు సోమవారం మరమ్మతు పనులు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక బీఆర్‌ఎస్ నాయకుడు వై.బాబురావు మాట్లాడుతూ... రంగానగర్, కవాడిగూడ ప్రధాన రోడ్డులో వెలగని విద్యుత్ దీపాలను గుర్తించి కొత్తవి ఏర్పాటు చేయాలని అధికారులను కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ రాష్ట్ర కమిటీ నాయకులు

ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ నిరసన ర్యాలీ

రాంనగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): నగరంలో డ్రగ్స్‌ను అరికట్టాలని ప్రోగ్రెసివ్ యూత్ లీగ్ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో సోమవారం రాంనగర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం జరిగింది. చర్లపల్లిలో బయట పడ్డ డ్రగ్స్ దందా నిర్వాహకులపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆ సంస్థ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.రవికుమార్, నగర అధ్యక్ష, కార్యదర్శులు కృష్ణ, భీమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డ్రగ్స్ దందా నిర్వాహకుడు ఓలేటి శ్రీనివాస్ విజయ్; తానాజీ పట్వారీలను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. నాయకులు కిరణ్, రాజు, చంద్రశేఖర్, జయప్రసాద్, నాగయ్య, నర్సింహ, ఆంజనేయులు, రాము తదితరులు పాల్గొన్నారు.

రెండు అక్రమ కట్టడాల సీజ్

రాంనగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): జీహెచ్‌ఎంసీ నిబంధనలకు విరుద్ధంగా రాంనగర్‌లో ఎలాంటి సెట్‌బ్యాక్‌లు పాటించకుండా దయార మార్కెట్ మెయిన్ రోడ్డులో నిర్మిస్తున్న రెండు కట్టడాలను ముషీరాబాద్ సర్కిల్ డీఎంసీ రామానుజులరెడ్డి, టౌన్‌ప్లానింగ్ ఏసీపీ దేవేందర్, సెక్షన్ ఆఫీసర్ కిష్టయ్యలు సోమవారం సీజ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.

హైదరాబాద్ జిల్లా దిశ కమిటీ సభ్యుడిగా రవిచారి



రాంనగర్, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ జిల్లా దిశ కమిటీ సభ్యులుగా రాంనగర్ కార్పొరేటర్ కె.రవిచారి నియమితులయ్యారు. ఆయన నియామకాన్ని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి సోమవారం ప్రకటించారు. ఈ సందర్భంగా కె.రవిచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ రూరల్ డెవలప్‌మెంట్ శాఖ ఆధ్వర్యంలో కొనసాగే దిశ కమిటీలో తనకు అవకాశం రావడం సంతోషం కల్పించిందన్నారు. ప్రజలకు ఈ కమిటీ ద్వారా న్యాయం జరిగేలా కృషిచేస్తానన్నారు.

ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తా



శ్రీఆంజనేయస్వామి ఆలయంలో పూజల్లో పాల్గొన్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఆలయాల అభివృద్ధికి సహకారం అందిస్తానని ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠా గోపాల్ అన్నారు. చంద్రగ్రహణం అనంతరం సోమవారం ఉదయం చిక్కడపల్లి వివేక్‌నగర్ ఆంజనేయస్వామి ఆలయంలో సంప్రోక్షణ, శుద్ధి అనంతరం నిర్వహించిన ప్రత్యేకపూజల్లో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ముఠా గోపాల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆంజనేయస్వామి ఆలయం పునర్‌నిర్మాణంలో సహకరించిన దాతలను అభినందించారు. యువతలో భక్తి భావం పెంచడానికి ఆలయాలు ఎంతో దోహదపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో మాచర్ల దేవనాథం, బీఆర్‌ఎస్ సీనియర్ నేతలు ముఠా నరేష్, ముచ్చకుర్తి ప్రభాకర్, కుమారస్వామి, పోతుల శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ ముషీరాబాద్ నియోజకవర్గం ఏ బ్లాక్ వర్కింగ్ అధ్యక్షుడు, సీనియర్ నేత వైసం జీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణం అనంతరం ఆలయాల సంప్రోక్షణ

నల్లకుంట, సెప్టెంబర్ 8 (ఆంధ్రజ్యోతి): చంద్రగ్రహణం సందర్భంగా ఆదివారం సాయంత్రం అంబర్‌పేట నియోజకవర్గంలో ఆలయాలు మూతపడి అనంతరం సోమవారం ఉదయం ఆలయాల సంప్రోక్షణ తర్వాత తెరచుకున్నాయి. తెల్లవారుజామున ఆలయాల తలుపులు తెరిచి శుద్ధి చేసి సుప్రభాత సేవను ఏకాంతంగాఇ నిర్వహించిన అనంతరం ఇష్టదైవాల దర్శనానికి భక్తులకు ఆలయ కమిటీ ప్రతినిధులు, ప్రధాన అర్చకులు అనుమతించారు. న్యూనల్లకుంటలోని శ్రీసీతారామంజనేయ సరస్వతి ఆలయం, తిలక్‌నగర్, లింగాలగడ్డలోని శివాలయం, నల్లకుంట బ్రాహ్మణ హస్టల్ వీధిలోని శ్రీగణపతి ఆంజనేయస్వామి ఆలయం, బీరప్ప దేవాలయం, బాగ్‌అంబర్‌పేటలోని శ్రీషిరిడీ సాయిబాబా ఆలయం, అహోబిలమఠం ఆలయాలలో శుద్ధి సంప్రోక్షణ పూజలుచేసి ఆలయాల తలుపులు తెరిచారు. పరిసర ప్రాంతాలలోని భక్తులు తెల్లవారుజామున ఆలయాలకు తరలివచ్చి ఇష్టదైవాలకు ప్రత్యేక పూజలు చేశారు.

భరతనాట్య గురువుకు భారత్ ఐకాన్ అవార్డు



రాగరంజనికి భారత్ ఐకాన్ అవార్డును బహూకరిస్తున్న లక్ష్మీనారాయణ

చిక్కడపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ భరతనాట్య గురువు రాగరంజనికి భారత్ ఐకాన్ అవార్డును ప్రదానం చేశారు. శిఖరం ఆర్ట్ థియేటర్స్ ఆధ్వర్యంలో త్యాగరాయ గానసభలో జరిగిన మాజీరాష్ట్రపతి సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న యువకళావాహిని అధ్యక్షుడు లంక లక్ష్మీనారాయణ అవార్డును రాగరంజనికి బహూకరించారు. సామాజికవేత్త పీవీపీ అంజనికుమారి, చక్రపాణి, దామోదర్, నాగేంద్ర, కృష్ణ పాల్గొన్నారు.

ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శం

చిక్కడపల్లి, సెప్టెంబరు 8 (ఆంధ్రజ్యోతి): ఉపాధ్యాయులు సమాజానికి ఆదర్శం అని వేంకటేశ్వరయూనివర్సిటీ మాజీ వీసీ ఆచార్య కొలకలూరి ఇనాక్ అన్నారు. పినాకిని యూత్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలోసోమవారం త్యాగరాయ గానసభలో సర్వేపల్లి రాధాకృష్ణన్ జయంతి సందర్భంగా ఆచార్యదేవోభవ అనే అంశంపై కవిసమ్మేళనం, ఉత్తమ ఉపాధ్యాయపురస్కారాల ప్రదానం జరిగింది. ఇనాక్ మాట్లాడుతూ ఉపాధ్యాయ వృత్తికి వన్నెతెచ్చిన రాధాకృష్ణన్ అందరికీ ఆదర్శప్రాయుడన్నారు. డా.మునగా రామమోహన్‌రావు, కోలేటి దామోదర్ గుప్త, దైవజ్ఞశర్మ, ఎం.శాంతికుమారి, ఓరుగంటి కృష్ణవేణి, వేణుగోపాల్‌శర్మ, రామచంద్రరావు, రాధకుసుమ, మురళీమోహన్‌రాజు పాల్గొన్నారు.